20న ఎ.పి.స్టడీ సర్కిల్ సివిల్ సర్వీసెస్, గ్రూప్ 1,2 కోచింగ్ స్క్రీనింగ్ టెస్ట్

- అభ్యర్థులు హాల్ టికెట్‌తోపాటు ఫోటో గుర్తింపు కార్డు తప్పనిసరి
- ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి లేదు : కోదండరామిరెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్ర ప్రదేశ్ స్టడీ సర్కిల్ చే సివిల్ సర్వీసెస్ ,గ్రూప్ 1, గ్రూపు 2 కోచింగ్ కోసం దరఖాస్తు చేసున్నవారికి ఈ నెల 20న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు , పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పక్కగా చేపట్టాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని జిల్లా రెవెన్యూ అధికారి కోదం దరామి రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లో ఎ.పి.స్టడీ సర్కిల్ సివిల్ సర్వీ సెస్ , గ్రూప్ 1, 2 కోచింగ్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణపై సంబంధిత శాఖలతో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.సి.వెల్ఫేర్ అధికారి చెన్నయ్యతో కలసి సమీక్ష నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లా డుతూ రాష్ట్రం వ్యాప్తంగా నాలుగు చోట్ల నిర్వహణ వుందని తిరుపతి జిల్లా కేంద్రంగా 5 పరీక్షా కేంద్రా ల్లో 2325 మంది ఈ అర్హత పరీక్ష వ్రాయనున్నారని, పరీక్షా సమయం ఆదివారం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉం టుందని అన్నారు. రాష్ట్ర పర్యవేక్షణ అధికారిని అన్న పూర్ణమ్మ, జిల్లా పర్యవేక్షణ అధికారి ఎస్.సి .వెల్ఫేర్ అధికారి చెన్నయ్య ని నియమించడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో గంట ముందు నుండే అనుమతి వుటుందని అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రా లలో హాల్ టికెట్‌తో పాటు తప్పనిసరి ఫోటో ఐడి వుండాలని అన్నారు. ఈ అర్హత పరీక్ష వ్రాయడానికి పలు జిల్లాల నుండి రానున్నారని , ఎపిఎస్ఆర్టిసి రవాణా సౌకర్యం కల్పించాలని, పరీక్షలనిర్వహణ సమ యంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, మెడికల్ క్యాంపుల ఏర్పాటు చూడాలని అన్నా రు. పరీక్షా కేంద్రాలు : ఎస్.వి.ఆర్ట్స్ కళాశాల వింగ్ "ఎ" లో 600 మంది , వింగ్ "బి"లో 600 మంది, శ్రీ పద్మావతిమహిళా డిగ్రీ మరియు పిజి కళాశా లలో 600 మంది, శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాటశాల 300 మంది, ఎస్.వి.యునివర్సిటీ కాంపస్ హైస్కూల్ నందు 225 మంది అభ్య ర్థులు ఈ అర్హత పరీక్ష వ్రాయనున్నారని వివరించారు. ఈ సమీక్షలో పరీక్షా కేంద్రాల సూపర్వైజర్లు , విద్యుత్‌శాఖ డి ఇ శ్రీనివాసులు, ఆర్‌టిసి ఎటిఎం డి ఆర్ నాయుడు , మెడికల్ ఆఫీసర్ ఉదయశ్రీ ,డి టి రామచంద్ర , పోలిస్ డిపార్ట్ మెంట్ బాలచంద్ర రాజు, ఎ ఎస్ ఓ లు పాల్గొన్నారు.

ముక్కంటి అన్నదానానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం శ్రీకాళహస్తికి చెందిన మునిరెడ్డి, లక్ష్మీనారాయణ అనే భక్తులు రూ. 1,00,116 విరాళంగా అందజేశారు. టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూ దనరెడ్డి వద్దకు ఈ చెక్కును అందజేశారు. వీరు దాతకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్ర మంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, వైకాపా పట్టణ నాయకులు నంద ,ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

గడప గడపలో 'లక్ష్మీ' కళ

గ్రామాల్లో ఎదురేగి స్వాగతం - తన బిడ్డను గెలిపించాలని విజ్ఞప్తి చేసిన చెవిరెడ్డి లక్ష్మీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్:"అసలే శ్రావణ మాసం.. అందులోనూ మొదటి శుక్రవారం కావడంతో పెద్ద ఎత్తున మహిళలు గ్రామ దేవతలకు పూజలు చేసి భక్తితో ప్రార్థనలు చేస్తుండగా వచ్చే ఎన్నికల్లో తన బిడ్డను ఆశీర్వదించాలని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ గడప గడపలో అభ్యర్థించారు. శ్రావణ శుక్రవారం రోజున చెవిరెడ్డి లక్ష్మీ రాకతో తమ ఇంటికి లక్ష్మీ కళ వచ్చిందన్న ఆనందంతో మహిళలు సైతం ఆమెకు పసుపు, కుంకుమ, గాజులు బహుమతిగా ఇచ్చి ఆత్మీయత పంచుకున్నారు. తిరుపతి రూరల్ మండలం సి.మల్లవరం పంచాయతీ సత్తారుబైలు, హరిజనవాడ, గాంధీనగర్ గ్రామాల్లో ప్రతి గడపకు వెళ్లి తన బిడ్డ మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వ దించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గాంధీనగర్, సత్తారుబైలు గ్రామాల్లో కూడా చెవిరెడ్డి లక్ష్మీకి ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది.

భగవద్గీత చదివితే ఉన్నత స్థితి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భగవగద్గీత చదివితే ఉన్నత స్థితికి చేరుకోవచ్చని శ్రేయనంద సరస్వతి స్వామి చెప్పారు. శు కబ్రహ్మాశ్రమం ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని ముత్యాలమ్మగుడి కల్యాణ మండపంలో శుక్రవారం నుంచి భగవద్గీత ద్వితీయ సప్తాహము ప్రారంభించారు. ఈ ద్వితీ య సప్తాహ ము ఈ నెల 24వ తేదీ గురువారం వరకు జరగనునుంది. మొదటి రోజున శ్రేయ నంద సరస్వతి స్వామి ఉపన్యసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భాగవతం చదివితే బాగ ుపడతా మన్నారు. భగవద్గీత చదివితే స్థితి ఉన్నతంగా మారుతుందన్నారు. ప్రతి జీవి జీవితం ఉన్నతం కావ దానికి గీతా మార్గాన్ని ఆశ్రయించాలన్నారు. అంతకు మునుపు ఈ కార్యక్ర మాన్ని ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో చిన్మయ రణ్యం, శుక బ్రహ్మాశ్రమం పీఠాధిపతులు విద్యా స్వరూపానందగిరి స్వామి, సర్వత్మ నందగిరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక లావాదేవీల నిర్వహణ పక్కాగా ఉండాలి : ప్రాజెక్ట్ డైరెక్టర్ జ్యోతి

విశాలాంధ్ర-తొట్టంబేడు: స్వయం సహాయక సంఘాల్లో ఆర్థిక లావాదేవీల నిర్వహణ పక్కాగా ఉండాలని వెలుగు ప్రాజెక్టు డైరెక్టరు జ్యోతి అన్నారు. తొట్టంబేడు మండల సమైక్య ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా సంఘాల ఆర్థిక నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... స్వయం సహాయక సంఘాల సభ్యులు తీసుకున్న రుణం, చెల్లింపులకు సంబంధించిన లెక్కలు పక్కాగా ఉండాల న్నారు. పుస్తకాలను నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. పొదుపు, రుణాల వసూళ్లు పై గ్రూపు లీడర్లు జాగ్రత్త తీసుకొని బ్యాంకుల్లో చెల్లించాలని కోరారు. రీ పేమెంట్ విషయంలో సంఘాల సభ్యు లు తాము చెల్లించిన మొత్తాన్ని పాస్ బుక్కులో నమోదు చేసుకోవాలని కోరారు. అక్కడక్కడ జరుగు తున్న అవినీతి మన జిల్లాలో జరగకూడ దన్నారు. ఆర్థికపరంగా ఏదైనా అవకతవకలు జరిగితే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. దానికి సీసీలు సంఘమిత్రలు పూర్తి బాధ్యత వహించాల న్నారు. సంఘం రికార్డులు పారదర్శకంగా ఉండా లన్నారు. తీసుకున్న రుణం ఎంత, ఈ నెలకు ఎంత మనం తిరిగి చెల్లిస్తున్నాము, ఇంకా ఎంత నిల్వ ఉంది అన్న విషయాలు గ్రూపులోని ప్రతి ఒక్కరికి సీసీలు, సంఘమిత్రలు ప్రతి నెల తెలియజేయా లన్నారు. అదేవిధంగా వీవో మీటింగ్‌లో కూడా ఈ విషయాన్ని గ్రూపుల వారీగా చదివి వినిపించాల న్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను అన్ని గ్రూపుల వారికి తెలియజేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా కో-ఆర్డినేటర్ దినేష్ రెడ్డి, ఏపీఎం గురుమూర్తి, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు, వీవోఏలు, వీవో లీడర్లు పాల్గొన్నారు.

మహిళ పట్ల అసభ్య ప్రవర్తన - యువకుడు అరెస్ట్



విశాలాంధ్ర- సత్యవేడు:మహిళ పట్ల అసభ్య ప్రవర్తించిన ఓ యువకుడ్ని సత్యవేడు పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు.ఎస్సై శ్రీకాంత్ రెడ్డి వివరాల మేరకు సత్యవేడు మండలం పెద్దిటి పాకంకు చెందిన ఓ మహిళ తన భర్త, కోడలుతో కలిసి సత్యవేడుటౌన్కు సొంత పని కోసం వచ్చి కాళ హస్తి బస్టాండ్ వద్ద వేచి ఉన్నారు.అదే సమయంలో అక్కడకు వచ్చిన స్థానిక బిసి కాలనీకి చెందిన దినకరన్ అలియాస్ దీనా అనే వ్యక్తి సదురు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిం చాడు. దీంతో బాధిత మహిళ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు ఇచ్చింది .పిర్యాదు మేరకు యువకుడిని అదుపులో తీసుకు న్నారు. కేసు నమోదుచేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. మండలంలో ఎవరైనా ఆకాతాయి చర్యలకు పాల్పడితే వారి పట్ల చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై టు పురుషోత్తమ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్.ఎస్.ఆర్-2024 ప్రకారం తప్పనిసరిగా ప్రతి ఇల్లు ఓటర సర్వే జరగాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి
- జిల్లాలో ఎస్ ఎస్ ఆర్ -2024 సర్వే 84% పూర్తి: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : జిల్లాలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ-2024 మేరకు ఇంటింటి సర్వే నేటికి 84 శాతం పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి తెలిపారు.శుక్రవారం సాయం త్రం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు తో , ఏ అర్ ఓ లతో, ఏ ఈ ఆర్ ఓ లతో వర్చువల్ విధానంలో అమరావతి నుండి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ-2024 పై సమీక్ష నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లాకలెక్టర్ , జిల్లా రెవెన్యూ అధికారి, నియోజక వర్గ ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓలు పాల్గొన్నారు.ఎస్. ఎస్. ఆర్- 2024 ప్రకారం తప్పనిసరి ప్రతి ఇల్లు ఓటర సర్వే జరగాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించారు. జిల్లా కలెక్టర్ వివరిస్తూ ఎస్. ఎస్. ఆర్- 2024 లో భాగంగా ఇప్పటివరకు ఫారం 6,7,8 లు 1,27,461 వచ్చాయని క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతున్నదని అన్నారు. ఈ నెల 21లోపు వందశాతం ప్రత్యేక ఓటర్ల సవరణ 2024 సర్వే పూర్తిచేయ నున్నామని వివరించారు. యువ ఓటర్ల నమోదుకు 13,477 దరఖాస్తులు అందాయని తెలిపారు. నిర్దేశిం చిన మేరకు ఈ నెల 21 నాటికి డోర్ టు డోర్ వంద శాతం పూర్తి చేస్తామని తెలిపారు. ఓటరు జాబితాలో డోర్ నెంబర్లను సరిచేయను న్నమని వివరించారు. స్పెషల్ ఆఫీసర్ లు ఒకే వ్యక్తి 5 పైన ఇచ్చిన ఫారాలను పరిశీలించి 13, 14 నోటీస్ లు ఇచ్చి చర్యలు చేపడుతు న్నామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నగరపాలక కమిషనర్ హరిత , డి ఆర్ ఓ కోదండ రామి రెడ్డి , ఇ ఆర్ఓ లు కిరణ్‌కుమార్ ,రామారావు ,చంద్రముని, కనక నరసారెడ్డి, నియోజ క వర్గ ప్రత్యేక అధికారులు చెన్నయ్య, భాస్కర్ రెడ్డి, రాధమ్మ, జ్యోతి, ప్రసాదరావు ఏఈఆర్ఓలు,ఎన్నికల తహశీల్దార్ సురేష్ పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా కోలా ఆనంద్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీకాళ హస్తికి చెందిన కోలా ఆనంద్‌ను నియమించారు. ఈ మేరకు ఆ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి శుక్రవారం నియాయక ఉత్త ర్వులు జారీ చేశారు. కోలా ఆనంద్ ప్రస్తుతం బీజేపీ శ్రీకాళహస్తి నియోజ కవర్గం ఇన్ ఛార్జిగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. సార్వత్రిక ఎన్నికలు సమీప స్తున్న వేళ కోలా ఆనంద్‌కు బీజేపీలో రాష్ట్ర కార్యదర్శి పదవి దక్కడ ంతో ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా రాష్ట్ర కార్య దర్శిగా నియమించబడిన కోలా ఆనంద్ ను పలువురు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు.

తెలుగుగంగ ఉద్యోగులను క్రమబద్ధీకరించండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుగంగలో ఒప్పంద ప్రాతిపదికన పని చేసే ఉద్యోగులను క్రమబద్ధీకరిం చాలని ఆ శాఖ ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం తిరుపతిలో జాయింట్ కలెక్టరు బాలాజీని కలసి వినతిపత్రం సమర్పించారు. తెలుగు గంగలో 1993సంవత్సరానికి ముందు నియమిం చబడి... నాటికి ఐదు లేదా 10ఏళ్లు సర్వీసు పూర్తికాని మినిమమ్ టైం స్కేల్ సిబ్బంది సర్వీసులను మొదటి ప్రాధాన్యతగా తీసుకొని క్రమబద్ధీకరించాలని కోరారు. తెలుగుగంగలో ఈ తరహాలో ఉద్యోగులు సుమారు 4వేల మంది ఉన్నారన్నారు. ఈ కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇక రాష్ట్ర వ్యాప్తముగా గ్రామ పంచాయితీలలో విధులు నిర్వహిస్తున్న తమ కేటగిరి సిబ్బందికి 28 నెలలుగా చెల్లిం చాల్సిన వేతన బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. పదవీ విరమణ వయో పరిమితి 60 నుంచి 62ఏళ్లకు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని తమ కేటగిరీ సిబ్బందికి అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో తాత్కాలిక విధానంపై విధులు నిర్వహిస్తున్న సీనియర్ కేటగిరీ సిబ్బంది కుటుంబాలు పడుతున్న వేదనను, మానసిక క్షోభను ముఖ్యమంత్రివర్యుల దృష్టికి నేరుగా చేరేలా తగు చర్యలు గైకొనాలని కోరారు.

అలఘనాధుని ఆలయంలో హనుమంత వాహనం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని శ్రీ అలగనాథ స్వామి దేవస్థానానికి దాతల సహకారంతో శుక్రవారం నూతనంగా తయారు చేయించిన హనుమంత వాహనం, అశ్వ, వాహనాలను మాడవీధిలో ఊరేగించి దేవస్థానంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అశోక్ స్వామి మాట్లాడుతూ దాతల సహకారంతో బ్రహ్మోత్సవాల్లో స్వామివారికి ఉపయోగించే మూడు వాహనాలు సిద్ధమయ్యాయన్నారు. మరికొన్ని వాహనాల త్వరలో వస్తాయని తెలిపారు.

ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు నియోజకవర్గంలో క్లస్టర్ ఇన్చార్జిలు బూత్ లెవెల్ ఏజెంట్లు ఓటరు నమోదు మార్పులు చేర్పులు సక్రమంగా జరిగేలా చూడాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్ వెల్లడించారు. ఎన్నికల్లో ప్రతి ఓటు ఎంతో ముఖ్యమని, గూడూరు పట్టణ ంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గూడూరు టౌన్ రూరల్, చిల్లకూరు మండలాల క్లస్టర్ ఇన్చార్జిల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఓటరు పరిశీలనలో పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు కూడా పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు అక్కడ నివాసము ఉన్నాడా లేదా మార్పులు ఏమైనా - జరిగాయా, నివాసంలో లేని ఓట్లు లిస్టులో ఏమైనా ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని సూచిం చారు. ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేస్తే రాబోయే ఎన్నికల్లో విజయం సాధ్యమన్నారు. ఈ సమావేశంలో నాయకులు పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు, బాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

టాటా స్టీల్ డీలర్ల మధ్య రగడ

విశాలాంధ్ర - గూడూరు : నాయుడుపేట పట్టణంలోని బాషా ఏజెన్సీ నుండి శుక్రవారం గూడూరుకు టాటా స్టీల్ అండ్ ఐరన్ ట్రాక్టర్‌లో తరలిస్తుండగా గూడూరుకు చెందిన వెంకట సుబ్రహ్మణ్యేశ్వర ఏజెన్సీ యజమాని అడ్డుకున్నట్లు ట్రాక్టర్ డ్రైవర్ తెలిపారు. ఈ విషయంపై సేల్స్ టాక్స్ ఆఫీసర్ అనే పేరుతో అడ్డుకొని తన దుకాణంలో పెట్టి తాళం వేసినట్లు ట్రాక్టర్ డ్రైవర్ ఆరోపి ంచారు. ఈ సంఘటనపై కొంతమంది విలేక రులు వెంకట సుబ్రహ్మణ్యేశ్వర ఏజెన్సీ యజమానిని వివరణ కోరగా టాటా స్టీల్ కంపెనీ నిబంధనల ప్రకారం ఏజెన్సీ ఉన్న ప్రాంత పరిసర ప్రాంతాల్లోనే వ్యాపారాలు చేప ట్టాలన్నారు. కంపెనీ నిబంధనల ప్రకారమే ట్రాక్టర్ ను ఆపింది వాస్తవమేనన్నారు. కంపెనీ కేటాయించిన ఏజెన్సీ ప్రాంతానికి వెలుపల గూడూరులో వ్యాపార కార్యకలాపాలు చేపట్టే క్రమంలో టాటా ఐరన్ ను లోడ్ చేసుకుని వస్తున్న ట్రాక్టర్లను అడ్డుకున్నా మని తెలిపారు. సమాచారం తెలుసుకున్న గూడూరు రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువు రితో మాట్లాడి ట్రాక్టర్లను పంపించి వేశారు. ఈ విషయమై నాయుడుపేట ఏజెన్సీ బాషాను వివరణ కోరేం దుకు చరవాణిలో ప్రయత్నించగా అందుబాటులోకి రాలెదు. నకిలీ సేల్స్ టాక్స్ ఆఫీసర్ పేరుతో అడ్డుకున్న ట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నా ఆశాఖకు సంబంధించిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం గమనార్హం.

రోడ్డు ప్రమాదంలో ముక్కంటి ఆలయ అధికారి దుర్మరణం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో శానిటరీ ఇన్ స్పెక్టరుగా విధులు నిర్వహిస్తున్న రఘునాథరెడ్డి (54) అనే అధికారి రాజంపేట- రాయచోటి మార్గమధ్యంలో పాళెం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. రఘునాథరెడ్డి స్వగ్రామం రాయచోటి సమీపంలోని సుండుపల్లె. ఈయన 1996 నుంచి దేవదాయశాఖలో పని చేస్తున్నారు. మొదట శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో విధుల్లో చేరిన రఘునాథరెడ్డి... ఆ తరువాత శ్రీశైలం, కాణిపాకం ఆలయాల్లో కూడా కొంతకాలం పనిచేశారు. ప్రస్తుతం ఆయన శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో విధులు నిర్వహిస్తూ... శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఇదిలా ఉండగా రఘునాథరెడ్డి తన సొంత పనులపై ద్విచక్ర వాహనంలో శుక్రవారం ఉదయం శ్రీకాళహస్తి నుంచి సుండుపల్లెకు బయలు దేరారు. రాజంపేట-రాయచోటి మార్గంలో పాళెం వద్దకు వెళ్లగానే ఈయన ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టడంతో రఘునాథరెడ్డి అక్కడకక్కడే మృతి చెందాడు. రఘునాథరెడ్డికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. రఘునాథరెడ్డి మరణవార్త విని వారు దు:ఖంలో మునిగి పోయారు. కాగా రఘునాథరెడ్డి మరణవార్తలో ఆలయ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. రఘునాథరెడ్డి మరణం పట్ల ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సంతాపం తెలియచేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. మొన్న నరేంద్ర... ఇపుడు రఘునాథరెడ్డిఅ శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ఒప్పంద ప్రాతిపదికన పని చేసే బదులు ఉద్యోగి నరేంద్ర(35) ఈ నెల 14వ తేదీన ఆలయం లోపల కాలభైరవ స్వామి వద్ద విద్యుత్ ఘాతంతో దుర్మరణం చెందారు. ఇపుడు అదే విభాగంలో ఇన్ స్పెక్టరుగా పని చేస్తున్న రఘునాథరెడ్డి నాలుగు రోజుల వ్యవధిలోనే రోడ్డు ప్రమాదంలో రూపంలో దుర్మరణం చెందడం ఆలయ ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేస్తోంది. నరేంద్ర మరణం తరువాత ఆలయంలో సంప్రోక్షణ చేయాలని ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివా సులు స్వయంగా ఓ ఆలయ అధికారికి సూచించారు. అందుకు ఆయన సరే అన్నారు. అయితే ఏ కారణం గానో సంప్రోక్షణ చేయించలేదు. సంప్రోక్షణ చేస్తే నరేంద్ర ఆలయంలో చనిపోయారని భక్తులు భావిస్తారని... అందుకోసం చేయకూడదని ఓ అధికారి చెప్పినట్లు తెలిసింది. ఇపుడు శానిటరీ విభాగంలోనే పని చేసే అధికారి దుర్మరణం చెందడంతో ఆలయ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఆలయంలో ఏదో శని ఆవ రించిందని... శాంతి పూజలు చేయక పోతే మరిన్ని సంఘటనలు జరిగే ప్రమాదం ఉందని పలువురు అంటు న్నారు. ఇందులో ఎంత వాస్తవం ఉందో ముక్కంటికే ఎరుక. అధికారులు ఇకనైనా స్పందించి ముక్కంటి ఆలయంలో శాంతి పూజలు చేయించాలని భక్తులు కోరుతున్నారు.

గద్దర్ అభిమాని హనుమంత్ నాయక్ మృతి

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి జిల్లా తిరుపతిలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ వీరాభిమాని , మాజీ సీపీఐ సభ్యులు, ప్రస్తుత తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ హనుమంత్ నాయక్ గత 10 రోజులు గా స్విమ్స్‌లో చికిత్స పొందుతూ ఈరోజు తుది శ్వాస విడిచారు. సీపీఐలో సభ్యులుగా ఉన్నప్పుడు యువజన సంఘంలో చాలా చురుకుగా పని చేశాడు . గద్దర్ పాటలకు ఆకర్షితులై ఎర్రజెండా అందుకొని పోరాటాలు చేశాడు. తిరుపతి బైరాగి పట్టేడ లోని సీపీఐ కార్యాలయంలో 09 - 08 - 2023 వ తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఏర్పాటు చేసిన గద్దర్ సంతాప సభలో హనుమంత్ నాయక్ పాల్గొని గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . అనంతరం ఆయన గద్దర్ పాడిన పాట భద్రం కొడుకో నా కొడుకో కోమరన్న జెరా పైలం కొడుకో అంటూ గద్దర్‌ను గుర్తుకు తెచ్చుకుని పాట పాడి నివాళులర్పించారు . వెంటనే కొంత బి పి పెరగడంతో కొంత ఇబ్బంది పడడంతో మీటింగ్ కు వచ్చిన వారంతా అతనిని స్విమ్స్ హాస్పిటల్‌లో చేర్పించి చికిత్సను తీసుకుంటూ ఉండినాడు. కానీ వైద్యానికి సహకరించక పోవడంతో ఆయన మృతి చెందారు . ఆయన మృతికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు , జిల్లా కార్యదర్శి పి మురళి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, సీపీఐ నగర కార్యదర్శి జె.విశ్వనాథ్ , ఎఐటి యుసి జిల్లా కార్యదర్శి కె రాధాకృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జె.నాగరాజు , యస్ గురప్ప , దప్పు సూరి, తదితర ప్రజా సంఘాల నాయకులు సంతాపం ప్రకటించారు. మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

చెంగాలమ్మ దేవస్థానంలో ఘనంగా పుష్పయాగం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానము నందు " నిజ శ్రావణ మాసం తొలి శుక్రవారం" సందర్భముగా శ్రీ అమ్మవారికి అత్యంత వైభవముగా "పుష్పయాగం" నిర్వహించుట జరిగినది. ఛైర్మన్,దువ్వూరు బాలచంద్రా రెడ్డి, కార్యనిర్వహణాధికారి, ఆళ్ళ శ్రీనివాస రెడ్డి జ్యోతి ప్రజ్వలనతో పుష్పయాగం ప్రారంభించుట జరిగినది. ఉభయకర్తలుగా శ్రీ నంబూరు మోహన్ రావు శ్రీమతి సులోచనమ్మ మరియు శ్రీ నంబూరు మనోజ్ సాయి శ్రీమతి లత గార్లు వ్యవహరించారు. ఈ కార్యక్రమములో శాసన సభ్యులు, శ్రీ కిలివేటి సంజీవయ్య గారు, ధర్మ కర్తల మండలి సభ్యులు ముప్పాళ చంద్రశేఖర్ రెడ్డి, వంకా దినేష్ కుమార్, శ్రీమతి మన్నెముద్దు పద్మజ, కర్లపూడి సురేష్ బాబు, ఓలేటి బాల సత్యనారాయణ, మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీమతి ముంగుర అమరావతి, శ్రీమతి కామిరెడ్డి రేవతి కళత్తూరు రామ మోహన్ రెడ్డి మరియు భక్తులు పాల్గొన్నారు.

తాగునీటి ట్యాంకు ప్రారంభం



విశాలాంధ్ర - నారాయణవనం : నారాయణవనం మండల పరిధిలో ఉన్న తిరువట్టం గ్రామంలో శనివారం ఉదయం 10.00 గంటలకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్య అతిథిగా పాల్గొని తాగునీటి ట్యాంకును ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మరియు జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు, కోనేటి సుమన్ కుమార్ , ఎంపీపీ పి . దివాకరరెడ్డి , పార్టీ సీనియర్ నాయ కులు, పి . సుదర్శన్ రెడ్డి ఆర్ .డి . ఏకాంబరం పాల్గొననున్నారు. కావున నారాయణవనం మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, డీసీసీబీ,డైరెక్టర్, కో - ఆప్షన్ మెంబెర్, ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు అందరూ ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుచున్నాను.

ఆలయ సమీపంలో మత్తు పదార్థాల విక్రయం బాధాకరం: కాసరం రమేష్



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ పరిపాలన సమీపంలోని నాలుగవ గేటు పరిసరాల్లో మత్తు పదార్థాలు విక్రయించడం బాధాకరమని తెలుగు దేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి, ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రక టన విడుదల చేశారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి కార్యాల యానికి కూతవేటు దూ°ంలో ఉన్న నాలుగవ ద్వారం పక్కన ఉన్న దుకాణాల్లో విచ్చలవిడిగా మద్యం బాటిళ్లు, ధూమపాన పీక లు, గుట్కా ప్యాకెట్లు దర్శనం ఇవ్వడం చాలా దురదృష్టకరం అన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే ఇక్కడ ఇలాంటి వ్యాపారం జరుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. దేశ, విదేశాల నుంచి వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలం అవుతు న్నారన్నారు. ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, ఆలయ అధికారులు ఉత్సవ విగ్రహాలుగా మారారన్నారు. అధికారులు ఇకనైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండుచేశారు.లేదంటేటీడీపీఆధ్వర్యంలో నిరసన చేపడతామని కాసరం రమేష్ హెచ్చరించారు.

గాలక్సీ జడ్ ఫ్లిప్ 5, జడ్ ఫోల్డ్ 5 విక్రయాలు ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి : శామ్‌సంగ్ 'మేడ్ ఇన్ ఇండియా' ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు గాలక్సీ జడ్ ఫ్లిప్5 గాలక్సీ శుక్రవారం నుంచి విక్రయాలు ప్రారంభించినట్లు ఆ సంస్థ ప్రతినిధి, పి ఆర్ మహే ష్ తెలిపారు. శు క్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గాలక్సీ జడ్ ఫ్లిప్ 5 సరికొత్త ఫ్లెక్స్ విండోతో అల్టిమేట్ పాకెట్ చేయదగిన సెల్ఫ్-ఎక్స్‌ప్రెషన్ పరికరం. గాలక్సీ జడ్ ఫోల్డ్5 అనేది పెద్ద స్క్రీన్‌తో అల్టిమేట్ పవర్‌హౌస్‌గా వినియోగదారులకు సాటిలేని ఫోల్డబుల్ అనుభవా లను అందిస్తుంది అన్నారు. మొదటి 28 హౌర్స్లో 100,000 మంది వినియోగదారులు స్మార్ట్‌ఫోన్ లను ముందస్తుగా బుక్ చేసుకున్నారు. శామ్‌సంగ్ ఐదవ తరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లకు దృఢమైన డిమాండ్ అనేది ఈ కేటగిరీలో భారతీయ వినియోగదారుల పెరుగుతున్న విశ్వాసాన్ని ప్రతిబింబి స్తుంది అన్నారు. శుక్రవారం నుంచి మీకు సమీపంలోని రిటైల్ అవుట్‌లెట్‌లలో అందుబాటులో ఉంటాయి. వినియోగదారులు సాంసుంగ్ .కామ్, అమెజాన్ తదితర వాటిలో కూడా సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు.

జర్నలిస్టులకు డాక్టర్ మస్తాన్ యాదవ్ మెగా ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - తిరుపతి : మన డాక్టర్ మస్తాన్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ శుక్రవారం 18 న మన డాక్టర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెంకటగిరి నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం వరకు వైద్య శిబిరాన్ని నిర్వహించారు వైద్య శిబిరంలో సుమారు 200 మంది జర్నలి స్టు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు లిఈ వైద్య శిబిరం మన డాక్టర్ మస్తాన్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో రేపు ఉదయం 10:00 గంటల నుండి ప్రారంభంకానున్నది.లిఈ అవకాశాన్ని వెంకటగిరి నియోజ కవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరుల,కుటుంబాలు సద్విని యోగం చేసుకున్నారు వెంకటగిరి డక్కిలి బాలాయపల్లి మండల రిపోర్టర్లు వారి కుటుంబ సభ్యులు వినియోగించుకున్నారు ఈ వైద్య శిబిరానికి ప్రముఖ ఆర్థోపెడి నిపుణులు సందీప్ యాదవ్ , జనరల్ సర్జన్ వివి రమణ య్య పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ మస్తాన్ యాదవ్ మాట్లాడు తూ నిరంతరం జర్నలిస్టులు సమాజానికి సేవ చేస్తూ తమ ఆరోగ్యాలను పట్టించుకోకుండా నిరంతరం ఈ సమాజానికి సేవ చేస్తున్న సేవకులు జర్నలిస్టులని ఈ వైద్య శిబిరం ద్వారా వారికి సేవ చేయడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని తెలిపారు ఇంతేకాక తమ ట్రస్టు ద్వారా భవిష్య త్తులో మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించి జర్నలిస్టుల ఆరోగ్యాన్ని కాపాడుతామని తెలిపారు.

మార్కెట్లోకి మహీంద్రా తేలికైన ట్రాక్టర్లు - 20హెచ్‌పీ నుంచి 40 హెచ్‌పీ సామర్థ్యం

----- ప్రారంభ ధర రూ.5.64 లక్షలు -----

విశాలాంధ్ర తిరుపతి : మహీంద్రా అండ్‌మహీంద్రా ఒకేసారి ఏడు ట్రాక్టర్లను విడుదల చేసింది. ఓజా ప్లాట్‌ఫాంలో విడుదల చేసినట్లు మహేంద్ర అండ్ మహేంద్ర అధ్యక్షులు హేమంత్ సిక్కా తెలిపారు. శు క్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ ట్రాక్టర్లు తెలంగాణలోని జహీరాబాద్ ప్లాంట్లోనే తయారు చేయడం విశేషం అన్నారు.20 హెచ్‌పీ సామర్థ్యం నుంచి 40 హెచ్‌పీ లోపు కెపాసిటీతో రూపొందించిన ఈ తేలికైన ట్రాక్టర్లను దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్ వేదికగా ప్రవేశపెట్టింది. మహీంద్రా అండ్‌మహీంద్రా ఒకేసారి ఏడు ట్రాక్టర్లను విడుదల చేసింది. ఓజా ప్లాట్‌ఫాంలో విడుదల చేసిన ఈ

ట్రాక్టర్లు తెలంగాణలోని జహీరాబాద్ ప్లాంట్లోనే తయారు చేయడం విశేషం. 20 హెచ్‌పీ సామర్థ్యం నుంచి 40 హెచ్‌పీ లోపు కెపాసిటీతో

రూపొందించిన ఈ తేలికైన ట్రాక్టర్లను దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్ వేదికగా ప్రవేశపెట్టింది. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలనే ఉద్దేశంతో ఓజా ప్లాట్‌ఫాంలో మరిన్ని మాడళ్లను పరిచయం చేయనున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. వీటిలో ఓజా 27 హెచ్‌పీ ట్రాక్టర్ ధరను సంస్థ రూ.5.64 లక్షలుగా నిర్ణయించింది. అలాగే 40 హెచ్‌పీ ట్రాక్టర్ మాడల్ ధర రూ.7.35 లక్షలు. తేలికైన ఈ ఓజా ట్రాక్టర్లు అత్యంత శక్తినివ్వనున్నాయని, ప్రగతిశీల రైతులను దృష్టిలో పెట్టుకొని రూపొందించినట్లు వెల్లడించారు. వచ్చే మూడేం డ్లలో ట్రాక్టర్ల ఎగుమతులు రెండంతలు పెరిగే అవకాశం ఉన్నదని సిక్కా పేర్కొన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో 18 వేల ట్రాక్టర్లను భారత్ నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేసినట్లు, అలాగే ఓజా ప్లాట్ ఫామ్‌ను తీర్చిదిద్దడానికి రూ.1,200 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. వినియోగదారులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

CTP ఆపరేటర్ కావలెను

విశాలాంధ్ర జాతీయ దినపత్రిక తిరుపతి ఎడిషన్ కార్యాలయంలో పనిచేయుటకు CTP ఆపరేటర్ కావలెను. ఇతర పత్రికల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించవలసిన చిరునామా

ఎడిషన్ మేనేజర్

విశాలాంధ్ర దినపత్రిక

9-91/5, దామినేడు, ఇందిరమ్మ గృహాలు ఎదురుగా, తిరుపతి రూరల్.

సెల్: 94909 52129

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

తిరుమల నడకదారికి ఇరువైపులా
ఇనుప కంచె ఏర్పాటుచేయాలి

----- బీసీవై పార్టీ అధినేత బి.రామచంద్ర యాదవ్ -----

విశాలాంధ్ర - పుంగనూరు: తిరుమల నడక దారిలో తరచూ అడివి జంతువులు శ్రీవారి నడక భక్తులపై దాడి చేస్తుండడంతో భక్తుల రక్షణ కొరకు దారిఇరువైపులా ఇనుప కంచె వేసి రక్షణ వలయం ఏర్పాటు చేయాలని కోరుతూ టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి బీసీవై పార్టీ అధినేత బి రామచంద్ర యాదవ్ శుక్రవారం రోజున లేఖ రాయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానమునకు వచ్చే భక్తుల ద్వారా లక్షల కోట్ల రూపాయలు ఆదాయం ఉన్నప్పటికీ భక్తుల మనోభావాలను కాపాడడంలో టిటిడి అధికారులు విఫలం కావడం జరిగిందన్నారు పదేపదే నడకదారి భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న టిటిడి అధికారులకు ఏమాత్రం చలనం లేకపోవడం చాలా బాధాకరమన్నారు టీటీడీ నిధులు లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేయడానికి ఉన్న శ్రద్ధ భక్తుల మనోభావాలు కాపాడడానికి లేదన్నారు ఇప్పటికైనా నడకదారి భక్తుల రక్షణ కొరకు ప్రత్యేక చట్టాన్ని తీసుకొని వచ్చి నడకదారికి ఇరువైపులా ఇనుపకంచే వేయాలని కోరుతున్నామన్నారు.

ఎన్నికల ప్రక్రియలో నిర్లక్ష్యం తగదు : జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు: ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల జాబితాలో సవరణలు అత్యంత ప్రధానమైన ప్రక్రియ అని పెంచిన కాలపరిమితి లోపల ఈ ప్రక్రియను పూర్తి చేయకపోతే చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు తెలిపారు జిల్లా జాయింట్ కలెక్టర్ శుక్రవారం తహసిల్దార్లు, బిఎల్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భం గా జెసి మాట్లాడుతూ శనివారం సాయంత్రం లోపల మార్పులు చేర్పులు ప్రక్రియను పూర్తి చేయాలని ఆఫ్లైన్లో చేసిన వారు ఆన్లైన్ విధానంలో పూర్తిచేసి పంపాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియలు ఓటర్ల ఎన్రోల్మెంట్ విధానం పకడ్బందీగా నిర్వహించాలని ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పులుచేయకూడదని ఆ విధంగా జరిగి ఉంటే చర్యలు తప్పవని అన్నారు. ఈ సందర్భంగా పలు మండలాలలో జరుగుతున్న ఎన్రోల్మెంట్ విధానం గురించి వారిని ప్రశ్నించారు. శనివారంసాయంత్రం లోగా నూటికి నూరు శాతం ఎన్రోల్మెంట్ కార్యక్రమం పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు,తహశిల్దార్లు పాల్గొన్నారు.

రెండు తెలుగు రాష్టాలలో అతిపెద్ద మాంగళ్య షాపింగ్‌మాల్

విశాలాంధ్ర - చిత్తూరు : రెండు తెలుగు రాష్ట్రాలలో అతి పెద్ద దైన మాంగళ్య షాపింగ్ మాల్ చిత్తూరు లో ప్రారంబించడం సంతోషకరమని శాసన సభ్యులు శ్రీనివాసులు అన్నారు . వరంగల్ 2012 లో ప్రారంభమైన మాంగళ్య షాపింగ్ మాల్ తమ 16వ మాల్ ను చిత్తూరులో ప్రారంభించడం వల్ల నగర ప్రజలకు నాణ్యమైన వస్త్రాలను కొనుగోలు చేయవచ్చని అన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి షాపింగ్ మాల్ ను ప్రారంభించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న నగర మేయర్ ఆమున మాట్లాడుతూ మహిళలు ఆదరించే కంచి , ధర్మవరం,పట్టు ఫ్యాషన్ వంటి వస్త్రాలు అన్ని మాంగళ్య షాపింగ్ మాల్ లో అందుబాటులో ఉండటం హర్షణీయమన్నారు మాంగళ్య షాపింగ్ మాల్ కంప్లీట్ ఫ్యామిలీ షాపింగ్ మాల్ అని చిత్తూరు లో 16 వ బ్రాంచి ప్రారంభించడం ఆనందంగా ఉందని ప్రముఖ సినీతార కాజల్ అగర్వాల్ అన్నారు. మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభించిన అనంతరం కాజల్ అగర్వాల్ షాపింగ్ మాల్ అంతా తిరుగుతూ సందడి చేసారు. తాను గత 10 సంవత్సరాలుగా మాంగళ్య షాపింగ్ మాల్ ను సందర్శించి వ్యక్తిగతంగా కూడా తనకు ఇక్కడ బాగా నచ్చుతాయాని కాజల్ అన్నారు. ఇంతకు ముందు వివాహాది శుభకార్యాలకు హైదరాబాద్ , చెన్నై, ముంబాయి నగరాలకు పరిమితమయే పట్టు, ఫ్యాషన్ వస్త్రాలు మాంగళ్య షాపింగ్ మాల్ లో దొరుకుతున్నాయని కాజల్ అగర్వాల్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాంగళ్య పౌండర్ పి.యన్. మూర్తి, చైర్మెన్ డైరెక్టర్లు, కాసం నమశ్శివాయ , కాసం మల్లికార్జున్ , కాసం కేదారి నీడ్, కాసం శివప్రసాద్ పుట్లురు అరుణ్ , పుట్లురు వరుణ్ విశాల్, పట్టణంలో ప్రముఖులు కార్యాక్రమంలో పాల్గొన్నారు.

నాడు - నేడు పనుల పరిశీలన..

విశాలాంధ్ర - సోమల: మండలంలో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో అదనపు గదులు మంజూరు చేసిన నాడు నేడు పనులు పై గురువారం మండల విద్యాశాఖ అధికారులు 2 శివరత్నమ్మ మండల విద్యావనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులకు పురోగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. శివరత్నమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన పనులు ను త్వరగా పూర్తి చేయాలని కోరారు. అలాగే నెల్లిమంద పంచాయతీ లోని చింతల వారి పల్లి, నెల్లిమంద ప్రైమరీ పాఠశాల తనిఖీలు నిర్వహించారు. వారికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండలం లోని పాఠశాలల ప్రదానోపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే వినియోగదారుల హక్కులు, బాధ్యతలు పై
అవగాహన కలిగి ఉండాలి : ఎంఈఓ అడ్మినిస్ట్రేషన్ బాలయ్య

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : విద్యార్థులకు విద్యార్థి దశనుండే పాఠశాలల్లో కన్జ్యూమర్ క్లబ్బులు ఏర్పాటు చేసి వినియోగదారుల హక్కులు బాధ్యతలు పై అవగాహన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి వినియోగ విద్యపై అవగాహన కల్పిస్తున్నట్లు ఎంఈఓ అడ్మినిస్ట్రేషన్ బాలయ్య తెలిపారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా విద్యాశాఖ సంయుక్త నిర్వహణలో పాఠశాలల్లో కన్జ్యూమర్ క్లబ్ ఏర్పాటు నిర్వహణపై జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ అడ్మినిస్ట్రేషన్ బాలయ్య మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశనుండే పాఠశాలల్లో కన్జ్యూమర్ క్లబ్బులు ఏర్పాటు చేసి వినియోగదారుల హక్కులు బాధ్యతలు పై అవగాహన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి వినియోగ విద్యపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వినియోగదారుల్లో ఇప్పటికీ చైతన్యం కొరవడినందున పాఠశాలల్లో కన్జ్యూమర్ క్లబ్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు జాతీయ వినియోగదారుల దినోత్సవం ప్రపంచ వినియోగదారుల విద్య దినోత్సవం పాఠశాలలో నిర్వహిస్తే విద్యార్థులకు తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. రిసోర్స్ పర్సన్ విజయ మాట్లాడుతూ పాఠశాలల్లో కన్జ్యూమర్ క్లబ్లో ఏర్పాటుల నిర్వహణ, స్కూల్ టీచర్ల బాధ్యతలు వివరించారు. కోనాటి సురేష్ మాట్లాడుతూ ఆధునిక కాలంలో సైబర్ క్రైమ్ లు అధికమయ్యాయని, ప్రతి ఒక్కరూ సైబర్ క్రైమ్ కు తెలిసి తెలియక బాధితులుగా మారుచున్నారని, కనుక ప్రతి ఒక్కరూ సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి, జాగ్రత్త పడాలన్నారు. ఫైబర్ మోసాల నుంచి ఎలా బయటపడాలో తెలియజేశారు. చిరంజీవులు మాట్లాడుతూ వినియోగదారులు రక్షణ చట్టం గురించి వివరించారు. రవిచంద్ర మాట్లాడుతూ ఆహారంలో కల్తీలు పట్ల జాగ్రత్త వహించాలని తెలియజేశారు. వినియోగదారుల జీవనశైలి వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్లు విద్యాసంబంధ విషయాలు మొదలైన విషయాల పట్ల రిసోర్స్ పర్సన్స్ వేణు బాలసుందరం మంగీలాల్ అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి, తొట్టంబేడు, కేవిబి పురం, వరదయ్యపాలెం, సత్యవేడు మండలాల నుంచి సోషల్ ఉపాధ్యాయులు, ప్రజాప్రగతి ట్రస్ట్ శ్రీకాళహస్తి డివిజన్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మూతబడుతున్న సర్కార్ బడులు..?

ప్రయి'వేటు'కు ప్రభుత్వ పాఠశాలలు వెల వెల - 5 పాఠశాలలు మూత... ఇదే తరహాలో మరికొన్ని

విశాలాంధ్ర -వెదురుకుప్పం: మండలంలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు 10 మంది కంటే తక్కువ మంది ఉన్న పరిస్థితులు నెలకొన్నాయి.ఇప్పటికే 5 పాఠశాలలు మూతపడ్డాయి. ఇదే బాటలో మరికొద్ది రోజుల్లో ఇంకొన్ని బడులు మూతబడే అవకాశాలు ఉన్నాయి.వివరాలలోకి వెళితే..మండలంలోని ప్రాథమిక పాఠశాలలు 68 ఉన్నాయి. నాలుగు ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 9 ఉన్నాయి.ఇందులో భాగంగా చిన్న బొమ్మయ్య పల్లి,సద్దికూళ్ళపల్లి,తోటానుపల్లి,గుండుపల్లి గంటా వారిపల్లిలలో పాఠశాలలు మూతబడ్డాయి. వావిలిచేను పాఠ శాలలో విద్యార్థులు లేక ఉద్యాయురాలు మాత్రమే ఉండడం విశేషం .మిగతా కొన్ని పాఠశాలల్లో 10 మంది కంటే తక్కువ విద్యా ర్థులు ఉన్న పరిస్థితి ఉంది.బడి ఈడు పిల్లల్ని బడిలో చేరిపిం చేం దకు విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే వేసవి సెలవుల్లో స్పెషల్ డ్రైవ్ కూడా చేసారు. అయితే విద్యార్థులను ప్రభుత్వ బడిలో చేర్చే విషయంలో వెనుకబడుతున్నారు ఇదంతా ఎవరి వైఫల్యం అని పలువురు ప్రశ్నిస్తున్నారు.పాఠశాలల్లో తల్లిదండ్రులు కమిటీలతో ఆయా ఉపాధ్యాయులు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు సమావేశాలు పెట్టి వివరించాల్సి ఉంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం నాడు నేడు భవన నిర్మాణాలు,మౌలిక సదుపా యాలు, విద్యార్థుల ప్రగతికోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తోంది. క్షేత్రస్థాయిలో సర్కార్ బడుల వైపు విద్యార్థులు మొగ్గు చూపకపోవ దానికి కారణాలేంటో తెలియడం లేదు.ప్రభుత్వం అందించే సంక్షే మాలు ప్రయి వేటు పాఠశాలలకు కూడా కేటాయించడం వాళ్లకుడా వర్తించడం వల్లే ప్రయి వేటు వైపు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నరనే వాదనలు ఉన్నాయి. ఉదాహరణకు అమ్మ ఒడి పథకం ప్రయివేటుకు వర్తిచడం వల్ల అదే ఫీజులుతో ప్రయివేటు యాజమాన్యం ఆకర్షణీ యమైన ప్రచారంతో ప్రయివేటు పాఠశా లల్లో చేరిపోతున్న పరిస్థితి నెల కొంది. దీంతో ప్రభుత్వ బడులు కొన్ని వెల వెల బోతున్నాయి. మరి కొన్ని పాఠశాలలు మూతలు బడుతున్న పరిస్థితి దాపురిస్తోంది. ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ప్రశ్నర్ధ కంగా మరే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో తల్లిదండ్రులు ,విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పా టు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడానికి కృషి చేస్తే మంచి ఫలితాలు వుంటాయని పలువురు అంటున్నారు.ఇదే విష యమై మండల విద్యాశాఖాధికారి మహేశ్వర రావు వివరణ కోరగా మండలంలో సద్దికూళ్ళపల్లి, తోటనంపల్లి మూతబడిన విషయం వాస్తవమే.మరో రెండు పాఠశాలలు గుండుపల్లి,గంటావారి పల్లి పాఠశాలలు మూతబడినట్లు ప్రతిపాదనలు పంపామని చెప్పారు.

పీడిత వర్గాల ఆశాజ్యోతి పాపన్నగౌడ్

విశాలాంధ్ర- పుంగనూరు: బహుజన మహారాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ బోడె రామచంద్ర యాదవ్ ఘననివాళులు అర్పించారు. శుక్ర వారం విజయవాడ హోటల్ ఐలాపురం సెంటర్‌లో పాపన్నగౌడ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ మొగల్ పరిపాలనలో ఉన్న గోల్కొండ కోటపై తన గెరిల్ల సైన్యంతో దాడి చేసి గోల్కొండ కోటని కైవసం చేసుకున్న హిందూ బహుజన మహారాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గుర్తు చేసారు.ఆయన సాహసం, రాజసనేటి తరానికి స్ఫూర్తి దాయ కమని కొనియాడారు. 400 ఏళ్ల క్రితమే బహుజనులందరినీ ఐక్యంచేసి వారందరితో కలిసి దాదాపు తెలంగాణ ప్రాంతంలో ఉన్న 20 కోటలను జయించిన ధీరుడు అని చెప్పారు . నేటి తరం పీడిత వర్గాలకు ఆదర్శప్రాయుడు సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. తెలుగు రాష్ట్రాలలో బీసీవై పార్టీ వారి స్ఫూర్తితో ముందుకు వెళ్తుందని వారి ఆశయ సాధన కోసం కృషిచేస్తుందని పేర్కొన్నారు.

ఎంపీడీవో శ్రీదేవికి సన్మానం

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: ఈనెల 15న స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మంత్రి ఉషాశ్రీ చరణ్ చేతుల మీదుగా ఎంపీడీవో శ్రీదేవి ఉత్తమ ఎంపీడీవోగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా శుక్రవారం ఆర్‌టీఐ యూనియన్ జాతీయ అధ్యక్షుడు బండి పట్టాభిరెడ్డి, ఆర్ టీఐ యూనియన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డీ.కె.కుమార్, ఆర్ టీఐ జిల్లా అధ్యక్షుడు పాచిగుంట రామరాజులు కలిసి శ్రీదేవి కి శాలువ కప్పి పూలబొకే అందజేసి ఘనంగా సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో ఆర్‌టీఐ యూనియన్ నేతలు రాజేష్ కుమార్ లోకనాథ్ నాయుడు దేవదాసు నాగరాజు సురేఖ పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

- కల్తీ లేని నాణ్యతతో కూడిన రుచికరమైన వంటకాలు అందించడమే తార లక్ష్యం
- శిక్షణకు హాజరైన వందమంది అధినేతలు ప్రతినిధులు

విశాలాంధ్ర - తిరుపతి : ఆరోగ్యమే మహాభాగ్యమని కల్తీ లేని నాణ్యత కూడిన రుచికరమైన వంటకాలను తిరుపతి జిల్లా ప్రజలకు కస్టమర్లకు అందించడమే తారా లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ ఈసీ మెంబర్ చిల్లీస్ హోటల్ అండ్ రెస్టారెంట్ అధినేత చిలిస్ అంజి తార సెక్రెటరీ వెంకయ్య తారా జాయింట్ సెక్రెటరీ నితిన్ చక్రవర్తి అన్నారు. . స్థానిక రెగాలియా హోటల్లో రెండు రోజులు పాటు తిరుపతి హోటల్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి షరా అండ్ డైమండ్ ట్రైనర్‌కి సలహాదారుడు సభ్యులు డాక్టర్ పసుపర్తి హాజరై తిరుపతి జిల్లా పరిధిలోని ప్రధాన మైన 100 హోటల్స్ అండ్ రెస్టారెంట్ అధినేతలు ప్రతినిధులకు ఆహార భద్రత నిర్వహణ పరిశుద్ధత పద్ధతులపై కల్తీ లేని నాణ్యమైన రుచికరమైన ఆహార పదార్థాలను వంటకాలను ప్రజలకు కస్టమర్లకు ఏ విధంగా అందించాలో దానిపై రెండు రోజులపాటు శిక్షణ అందజేశారు. అంతకు ముందు ప్రభుత్వ ఫుడ్ సేఫ్టీ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ జీవి వెంకటేశ్వరరావు ఫుడ్ ఇన్స్పెక్టర్లు మద్దిలేటి జగదీష్ నర్మదా షిర రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలకృష్ణారెడ్డి తార సెక్రటరీ వెంక య్య జాయింట్ సెక్రెటరీ నితిన్ చక్రవర్తి ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసి యేషన్ ఈసీ మెంబర్ చిల్లీస్ అంజి వారి వారి అభిప్రా యాల ను వెల్లడించారు. నూటికి 99 శాతం కల్తీలేని నాణ్యమైన ఆహారాన్ని రుచికరమైన వంటకాలను ప్రజలకు అందించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయో గపడిందని తద్వారా ప్రజలకు మంచి రుచికరమైన కల్తీ లేని ఆహా రాన్ని అందించేందుకు సైనికుల పనిచేస్తామని హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అధినేతలు ప్రతినిధులు స్పష్టం చేశారు. అలాగే మరెన్నో శిక్షణ తరగతులను హోటల్ అండ్ రెస్టారెంట్స్ అధినే తలకు ప్రతిని ధులకు నిర్వహించి సర్టిఫికెట్లు కూడా అందజేయడం జరుగుతుందని చిల్లీస్ అంజి నితిన్ చక్రవర్తిలు వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో చిల్లీస్ అండ్ రెస్టారెంట్స్ అధినేత చిల్లీస్ అంజి రేగాలియా హోటల్స్ అధినేత నితిన్ చక్రవర్తి లతోపాటు సింధూర పార్క్ 4 రోబో మధుర రాహుల్ సాల్ట్ పెప్పర్ రెస్టారెంట్‌ల మను బైక్స్ చార్మినార్ గోల్డెన్ బాలాజీ వెంకటాద్రి లోకేష్ కెల్విన్ స్కిల్ సహజ ఐస్‌క్రీమ్ హోటల్స్ అండ్ రెస్టారెంట్‌ల వందమంది అధినేతలు పాల్గొన్నారు.

డ్రైవర్ గురునాథం కుటుంబానికి
రూ.2 లక్షల ఆర్థిక సాయం

విశాలాంధ్ర - పుంగనూరు: మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ విభాగంలో డ్రైవర్ గా కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్న గురునాథం కొద్ది రోజుల ముందట గుండెపోటుతో హఠాన్ మరణం చెందడంతో రాష్ట్ర మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ హలీం భాష కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి తమ మున్సిపల్ నిధుల నుండి 2 లక్షల రూపాయలు ఆర్థిక సాయం మృతిని భార్యకు శుక్రవారం రోజున చైర్మన్ చాంబర్ నందు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ అలీమ్ భాష మాట్లాడుతూ డ్రైవర్ గురునాథ్ మరణించినప్పుడు దహన క్రియల కింద 30000 రూపాయలు అలాగే మున్సిపల్ సిబ్బంది వ్యక్తిగత సహాయం నందు 75 వేల రూపాయలు రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి తన సొంత నిధుల నుండి 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు మృతుడి కుటుంబాన్ని ఆదుకోవడంలో భాగంగా మున్సిపల్ విపత్తు నిధి నుండి రెండు లక్షల రూపాయలు శుక్రవారం రోజున అందించి ఆదుకోవడంజరిగిందన్నారు రాబోయే రోజుల్లో మృతుడికి బీమా సౌకర్యంద్వారా ఆర్థికసాయం అందిం చడంతోపాటు మృతుడి భార్యకు పారిశుద్ధ విభాగంలో ఉద్యోగం కల్పించడం జరుగుతుందన్నారు.

అంగన్వాడీ కేంద్రానికి గ్యాస్ స్టవ్ వితరణ

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: మండలంలోని గంగినాయనిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి చిన్నారుల తల్లిదండ్రులు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గ్యాస్ స్టవ్ వితరణ చేశారు. ఈ వితరణపై హర్షం వ్యక్తం చేసిన అంగన్వాడీ టీచర్ సుగుణమ్మ.అదేవిధంగా చిన్నారికి భరతమాత వేషంను ధరించారు . ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవ అవార్డు అందుకొన్న ఎంపీడీఓ కార్యాలయ అధికారులకు అభినందనలు

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడి ఓ కార్యాలయంలో పనిచేస్తున్న అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎంఎస్ శంకర్,జూనియర్ అసిస్టెంట్ గోవింద్ వీరు బైరెడ్డిపల్లి మండలంలో వృత్తి నిమిత్తం పనిచేసి, వీరి సేవలు ప్రజల్లో మెండుగా ఉన్న తరుణాన్ని జిల్లా ఉన్నత అధికారులు గమనించి ఉత్తమ సేవఅవార్డు కు ఎంపికచేసినారు. ఈదిశలో చిత్తూరులోని పోలీస్ పెరడ్‌గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ షన్మోహన్ సకలి చేతుల మీదగా ఉత్తమ సేవా ప్రశంస పత్రాన్ని పొందారు. ఉత్తమ సేవలను గుర్తించి, జిల్లా అధికారి చేతుల మీదగా ప్రశంస పత్రం పొందటం పట్ల స్థానిక ఎంపీపీ మొగశాల రెడ్డెప్ప ,ఎంపీడీఓ రాజేంద్ర బాలాజీ, తహసీల్దార్ కుమారస్వామి,మండల విఆర్‌ఓలు,సెక్రెటరీలు, హర్షం వ్యక్తం చేశారు.

బదలిపై వెళ్లిన ఉపాధ్యాయురాలకు ఘనసన్మానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీలో కార్వేటినగరం మండలం ఎంపియుపిఎస్ ఎల్ ఆర్ పేట నుంచి విజ యపురం మండలం ఎంపీ యుపిఎస్ ఆళ్లపాకంకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలు వంశీ ప్రియకు ఎల్లార్పేట ఉపాధ్యాయులు, విద్యా ర్థులు గ్రామస్తులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్లార్పేట ప్రధానోపాధ్యాయురాలు నాగేంద్ర రాజు, ఉపాధ్యా యులు వెంకటేష్, సర్దార్, వెల్ఫేస్టెంట్ రాజకుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌దినేష్,అంగన్వాడి సిబ్బంది, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం ఇప్పించండి

జాతీయ రహదారిపై మహిళలు నిరసన

విశాలాంధ్ర - పుంగనూరు: మున్సిపల్ పరిధిలోని 13వ వార్డుకు సంబంధించిన తోపు మట్టం ప్రాంతానికి చెందిన మహిళలు రేషన్ బియ్యం ఇవ్వలేదని అనంతపురం చెన్నై జాతీయ రహదారిపై శుక్రవారం రోజున నిరసన తెలుపడం జరిగింది ఈ నిరసన కార్యక్రమం వలన సుమారు నాలుగు కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ జామ్ కావడం జరిగింది ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ కూలి చేస్తే తప్ప పూట గడవనీ పరిస్థితుల్లో మేము జీవిస్తుంటే మాకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న చౌక దుకాణాలు ద్వారా రావాల్సిన రేషన్ బియ్యం గత మూడు నెలలుగా ఇవ్వడం లేదన్నారు పలుమార్లు స్థానిక కౌన్సిలర్ కు తాసిల్దార్ కు ఫిర్యాదు చేసినప్పటికీ ఏమాత్రం పట్టించుకోని పాపాన పోలేదన్నారు రేషన్ బియ్యం ఇవ్వకపోవడంతో తినేకి తిండి లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నామన్నారు అందువల్లనే మాకు జరుగుతున్న అన్యాయంపై ఉన్న అధికారుల దృష్టికి తీసుకొని పోవడంలో భాగంగా జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి మాకు రావలసిన రేషన్ బియ్యం ఇప్పించగలరని కోరుచున్నామన్నారు పుంగునూరు మున్సిపల్ పరిధిలో ఇదే తరహా పలు ప్రాంతాల్లో రేషన్ బియ్యం ఇవ్వట్లేదని తాసిల్దార్‌కు పలు ప్రాంతాల నుండి ఫిర్యాదు చేసిన చలనం లేకపోవడం జరిగిందని పలువురు పేర్కొన్నారు అంతేగాక చౌక దుకాణం నుండి ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యం కొంతమంది తరలిస్తూ పలుమార్లు పట్టుబడిన సంఘటన చోటుచేసుకుందని అయినా ఏ అధికారి వారిపై చర్యలు చేపట్టిన సందర్భం లేదన్నారు అధికారులకు తెలిసే ఈ తంతు జరుగుతున్నదా అనే అనుమానం మాలో వస్తున్నదని పలువురు ప్రజలు మీడియాకు వివరించడం జరిగింది. ఇప్పటికైనా పట్టణం నుండి బయట ప్రాంతాలకు తరలి వెళ్ళిపోతున్న పేదల బియ్యాన్ని నిగా ఉంచి పట్టుకొని పేదలకు పంచాలనికోరుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

నేడు కాళేపల్లిలో రెండవ వార్డు ఎన్నికలు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మండలంలోని కాలే పల్లెలో రెండవ వార్డుకు శనివారం ఎన్నికలు జరగనున్నట్లు ఎంపీడీవో శ్రీదేవి తెలిపారు. ఈ ఎన్నికలు ఉదయం 7నుంచి మధ్యాహ్నం ఒక గంట వరకు ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఆ తర్వాత రెండు గంటల నుండి ఓట్లు లెక్కింపు పూర్తయిన తర్వాత అభ్యర్థి ఎవరు గెలిచారని ప్రకటిస్తామని చెప్పారు. ఈవార్డులో 258మంది ఓటర్ల ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు.

ఆర్చి నిర్మాణానికి రూ. 66 లక్షలు మంజూరు

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం గాలిగోపురం, ఆర్చి నిర్మాణానికి రూ 66 లక్షలు మంజూరై నట్లు జడ్పిటిసి మురళీధర్, ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి తెలిపారు. దేవళంపేటలో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్ భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆలయ అభివృద్ధికి విరివిగా నిధులు మంజూరు చేస్తున్నారని తద్వారా ఆలయంలో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఈ సమావేశంలో ముని బాలసుబ్రమణ్యం శెట్టి, నాద మునిరెడ్డి, హేమచంద్రారెడ్డి, గోవిందరెడ్డి , సంపంగుల వెంకటరమణ, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీని సమగ్రంగా చేపట్టాలి

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలంలో ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై నిర్వహించే సామాజిక తనిఖీని సమగ్రంగా చేపట్టాలని ఎంపీపీ సురేందర్ నాథ్ రెడ్డి అన్నారు. పులిచెర్ల ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం సామాజిక తనిఖీ బృందం కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ ఉపాధి పథకంలో పండ్ల తోటల పెంపకం, నీటి నిలవకుంటలో, సప్లై ఛానల్ నిర్మాణాలు చేపట్టారని వీటిని సమగ్రంగా పరిశీలించి కూలీలకు కల్పించిన పనులను తెలుసుకోవాలన్నారు. ఏపీవో షౌకత్ ఆలీ మాట్లాడుతూ మండలంలో 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి వరకు 20,650 పనులు చేపట్టారని ఇందుకోసం రూ 12.38 కోట్లు ఖర్చు పెట్టారనితెలిపారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ రాశీ ప్రసాద్, ఏఎంసీ ఉపాధ్యక్షులు నాగరాజ ప్రసాద్, ఎస్ .అంపిరాజు, ఈసీ కృష్ణయ్య, కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, సామా జిక తనిఖీ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో ప్రముఖ నటి కాజల్ అగర్వాల్ సందడి

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో నూతనంగా నిర్మించిన మాంగల్య షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ వేడుకల్లో ప్రముఖ హీరోయిన్ కాజల్ అగర్వాల్ పాల్గొన్నారు. చిత్తూరు నగరంలో శుక్రవారం జరిగిన మాంగల్య షాపింగ్ మాల్ ప్రారంభో త్సవంలో ప్రముఖ హీరోయిన్ కాజల్ అగర్వాల్‌తో పాటు చిత్తూరు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు , చిత్తూరు నగర మేయర్ అముద , ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి ఇతర నగర ప్రముఖులు , పలువురు కార్పొరేటర్లు , వైసీపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిమానులు నటి కాజల్ అగర్వాల్ ను చూడడానికి అధిక సంఖ్యలో అభిమానులు ఎగబడ్డారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చిత్తూరులో నూతన షోరూమ్‌ను ప్రారంభోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మగువులు మెచ్చే విధంగా పలురకాలైన డిజైన్లతోతో షాపింగ్ మాల్‌ను ప్రారంభించారని తెలిపారు. చిన్నపిల్లలు , మహిళలు , యువతులు , పురుషులకు నచ్చే విధంగా మాంగల్య షాపింగ్ మాల్ లో అన్ని రకాల దుస్తులు అందుబాటులో ఉన్నాయన్నారు. తాను ప్రస్తుతం ప్రముఖ హీరో బాలకృష్ణతో సినిమా నటిస్తున్నానని , త్వరలో మరో కొత్త చిత్రం షూటింగ్ కూడా ప్రారంభం అవుతుందని ఈ సందర్భంగా కాజల్ అగర్వాల్ తెలిపారు తనకు చిన్న కుమారుడు ఉండడంతో ఎక్కువ సినిమాలు చేయలేకపోతున్నానని తెలిపారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అతిపెద్ద షాపింగ్ మాల్ అయినటువంటి మాంగల్య షాపింగ్ మాల్ చిత్తూరు నగరంలో రావడం అభినందనీయమన్నారు. చిత్తూరు నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 300 మందికి ఇక్కడి షోరూంలో ఉద్యోగ అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. తక్కువ ధరకే నాణ్యతతో కూడిన దుస్తులను ఇక్కడ లభిస్తున్నాయని , చిత్తూరు నగరంతో పాటు చుట్టుపక్కల ప్రజలందరూ మాంగల్య షాపింగ్ మాల్ లో కుటుంబ సమేతంగా విచ్చేసి దుస్తులు కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో షోరూం అధినేత ఓం నమశ్శివాయ , ఎంటర్ప్రైజెస్ మాంగళ్య క్లాత్ షాపింగ్ మాల్ యజమానులు సిబ్బంది, నగర ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు.

టీటీడీ పెన్షనర్ల కోసం మొబైల్ యాప్

- ఆవిష్కరించిన టీటీడీ ఈవో ధర్మారెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: మరింత మెరుగైన సేవలు అందించేందుకు టీటీడీ పెన్షనర్స్ యాప్ పేరుతో రూపొందించిన మొబైల్ యాప్ ను శుక్రవారం టీటీడీ ఈవో ధర్మారెడ్డి ఆవిష్కరించారు. తిరుపతిలోని పరిపాలనా భవనంలో గల ఈవో కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ టీటీడీలో 8,120 మం ది పెన్షనర్లు ఉన్నారు. పే స్లిప్పులు, వ్యక్తిగత వివరాలు, జీవన్ ప్రమాణ్ (లైవ్ సర్టిఫికేట్ వివరాలు), పెన్షన్ బెనిఫిట్లు, కుటుంబ సభ్యుల వివరా లను ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు అని అన్నారు. ఆండ్రా యిడ్ ఫోన్లలో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని, త్వరలో యాప్ స్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పిస్తారని తెలిపారు. టీటీడీ ఐటి విభాగం, అకౌంట్స్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో సిజిజి సర్వీ సెస్ వారు ఈ యాప్‌ను రూపకల్పన చేశారని ఈఓ చెప్పారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఎఫ్ఏ అండ్‌సీఏఓ‌బాలాజీ,ఐటి జీఎం ఎల్ఎం. సందీప్, అదనపు ఎఫ్ఏ అండ్ సిఏవోరవిప్రసాదుతదితరులు పాల్గొన్నారు.

పట్టణ, పల్లెప్రాంతాల్లో రాస్ ఉచిత వైద్య సేవలు

ఆరోగ్యంపై ముందస్తు జాగ్రత్తలపై అవగాహన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాష్ట్రీయ సేవా సమితి (రాస్) శ్రీకాళహస్తి పట్టణ, అన్ని గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య సేవలను అందిస్తున్నది. రాష్ట్రీయ సేవా సమితి పొదుపు సంఘాల సంచాలకులు వి. నాగరాజు ఆదేశానుసారం శ్రీకాళ హస్తి, ముత్యాలమ్మ గుడి వీధి, అమరావతి జూనియర్ కళాశాల ఆవర ణలో శుక్రవారం రాస్, టాటా ట్రస్ట్ వారిచే, ఉచిత క్యాన్సర్ వైద్య శిబి రాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి విశేషమైన స్పందన వచ్చింది. రాస్ ద్వారా నిత్యం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ఉచితంగా నిర్వ హించడంతోపాటు, మహిళలకు శ్రీకాళహస్తి పట్టణ, అన్ని గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య సేవలను అందిస్తూ, వారి ఆరోగ్యం పై ముం దస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవగాహన, భరోసా కల్పిస్తున్నది. శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరంలో పాల్గొన్న మహిళలకు, పురుష లకు రక్తపోటు, మధుమేహం, హెపటైటిస్ బి అండ్ సి, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్లకు సంబంధించి అన్ని పరీక్షలను ఉచితంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో టాటా ట్రస్ట్ డాక్టర్ అమరా వతి బృందం, సిబ్బంది రెడ్డి కుమారి, మెహతాజ్, శివ, మధుసూదన్, రాస్ మహిళా వాణి ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేష్, ఫీల్డ్ ఆఫీసర్లు సుబ్బా రావు, వినోద్ , యానిమేటర్లు నాగలక్ష్మి, జ్యోష్న, రాజేశ్వరి, జయలలిత, స్వరూప, మీనా, ఎస్.కె. సబనా, జయంతి, దివ్య, రాజశేఖర్, కళాశాల సిబ్బంది, క్లస్టర్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మయ్యకు డాక్టర్ డిగ్రీ ప్రధానం

విశాలాంధ్ర - తిరుపతి : ఎస్వీ యూనివర్సిటీ జియోగ్రఫీ విభాగపు పరిశోధక విద్యార్థి కే.తిమ్మయ్యకు డాక్టరేట్ డిగ్రీ ప్రధానం చేసినట్లు ఎస్.వి.యూనివర్సిటీ పరీక్షల నిర్వహణ అధికారి ఎం. దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. తిమ్మయ్య కడప జిల్లా బ్రహ్మంగారిమఠం తెలుగుగంగ ప్రాజెక్టు కింద వ్యవసాయ భూమి వినియోగం మరియు బీడు భూముల అభివృద్ధి అనే అంశంపై విశ్రాంత ఆచార్యులు డాక్టర్. ఎన్. నాగభూషణం మార్గదర్శకత్వంలో సిద్ధాంత వ్యాసం సమర్పించి నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

19న ఘనంగా అంతర్జాతీయ ఛాయాచిత్ర దినోత్సవ వేడుకలు

--- తిరుపతి తిరుమల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ పిలుపు ---

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుచానూరు లోని గాయత్రీ ఫంక్షన్ హాల్ నందు (ఆర్కే కళ్యాణమండపం ప్రక్కన) ఈనెల 19వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుంచి ఘనంగా 184 వ అంతర్జా తీయ ఛాయాచిత్ర దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ రాజ్ పిలు పునిచ్చారు తిరుపతి ప్రెస్క్లబ్లో శుక్రవారం మీడియాతో ఆ అసోని యేషన్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు శివశంకర్ , జనరల్ సెక్రె టరీ అమర్నాథ్ , బాలు , తిరుమలరాజు , సురేష్ తదితరులతో కలిసి మో హన్‌రాజు మాట్లాడుతూ తిరుపతి , తిరుమల , చంద్రగిరి , రేణి గుంట , తిరుచానూరు ప్రాంతాలలోని తమ అసోసియేషన్ ఫోటో గ్రాఫ ర్స్ సభ్యులందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి వారి కెమెరాలను భగ వాన్ ఎలక్ట్రానిక్స్ వారిచే ఏర్పాటుచేసిన ఉచిత సర్వీసు క్యాంపు లో సర్వీసు చేయించుకోవలసినదిగా కోరారు. తుడా చైర్మన్ , చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డిభాస్కర్‌రెడ్డి తమ అసోసియేషన్ కోసం ఏర్పాటు చేసిన స్థలంలో భక్తుల సందర్శనార్థం ఫోటో ఎగ్జిబిషన్ తో పాటు (ఫోటో కెమెరా) సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకుంటామని తెలియజేశారు అలాగే కేక్ కటింగ్ , ముఖ్య అతిధుల ప్రసంగం ఉంటుందన్నారు చీఫ్ గెస్టుగా తుడా వైస్ చైర్మన్ హరికృష్ణ ,తిరుచానూరుసర్పంచ్‌రామచంద్రారెడ్డిలువిచ్చేస్తారనితెలిపారు.

రెవెన్యూ ఇన్స్పెక్టర్‌కి పదోన్నతి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ మాసారపు వెంకట సుబ్బయ్యకు డిప్యూటీ తహసీల్దారుగా పదోన్నతి పొందినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా పరిపాలన అధికారి ఆదేశాల మేరకు పదోన్నతి లభించింది అన్నారు పలు మండలాలలో రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా సేవలందించడం జరిగింది. పదోన్నతి ఉత్తర్వులు అందినట్లు తెలిపారు.

నిండైన భక్తికే భగవంతుడు దాసుడు: టీటీడీ చైర్మన్

విశాలాంధ్ర - చంద్రగిరి: నిండైన మనసుతో పూజించే పేద భక్తులకు భగవంతుడు దాసుడని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తమిళనాడు లోని క్రిష్ణగిరి జిల్లా గొప్పసంద్రంలోని దక్షిణకాశి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం నుండి తిరుమలకు పాదయాత్రగా వస్తున్నవం దలాదిమంది భక్త బృందానికి శుక్రవారం శ్రీనివాసమంగా పురంలో ఆయన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో కరుణాకర రెడ్డి మాట్లాడుతూ భగవంతుని సేవకు పాదయాత్ర పెద్ద సాధనమని అన్నారు. పేదలు దర్శించే క్షణ కాలమే భగవంతుడు పేదలను చూస్తాడన్నారు. విఐపిలు గంటల సమయం దేవుడి ఎదురుగా ఉన్నా ఆయన చూపు పేదల మీదే ఉంటుందని ఆయనచెప్పారు. జేఈవో వీరబ్రహ్మం ఆలయ డెప్యూటీ ఈవో వరలక్ష్మి దక్షిణకాశి ఆలయ కమిటీ చైర్మన్ నారాయణస్వామి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీఎం చేతుల మీదుగా శ్రీనివాస సేతు ప్రారంభం

- మున్సిపల్ కమిషనర్ హరిత

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతి నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద శ్రీనివాస సేతు తుది దశ పనులను శుక్రవారం తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శ్రీనివాస సేతు నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని, మరో నెలలోపు అన్ని పనులను పూర్తి చేసి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మొదటి దశలో శ్రీనివాసం ముందు నుంచి లీలామహల్ సర్కిల్ మీదుగా కపిలతీర్థం వరకు, అదేవిధంగా కపిలతీర్థం నుంచి శ్రీని వాసం వరకు మొదటి దశ శ్రీనివాససేతును ప్రజలకు అందుబాటులోకి తేవడం జరిగిందని, రెండవ దశలో భాగంగా కరకంబాడి రోడ్డు మద్దిమానుల ప్రాంతం నుంచి లీలామహల్ సర్కిల్ మీదుగా, కపిలతీర్థం వరకు శ్రీనివాససేతును తీసుకురావడం జరిగిందని వివరించారు. మూడవ విడతలో భాగంగా తిరుచానూర్ సర్కిల్ మ్యాంగో మార్కెట్ నుంచి రామానుజ సర్కిల్ మీదుగా రేణి గుంట రోడ్డు కళాంజలి వరకు, అదేవిధంగా కళాం జలి సర్కిల్ నుంచి మ్యాంగో మార్కెట్ వరకు శ్రీనివాససేతు పనులను ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందని, తుది దశలో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని రైల్వే బ్రిడ్జి వద్ద పనులు చేపట్టడం జరిగిందని, మరో నెలలోపు ఈ పనులు పూర్తి చేసి మొత్తం శ్రీనివాస సేతు ప్రాజెక్టుని ప్రజలకు అందించడం జరుగుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ అన్నారు. ఈ పరిశీ లనలో కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, ఆఫ్కాన్ సంస్థ ప్రతినిధి రంగస్వామి కూడా పాల్గొన్నారు.

ఇవిఎం గోడౌన్ పరిశీలించిన కలెక్టర్ , జేసి

విశాలాంధ్ర - తిరుపతి : రేణిగుంట వద్ద గల వేర్ హౌసింగ్ కార్పోరేషన్ కాంపౌండ్ లో గల ఇవిఎం గోడౌన్‌ను శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ కె వెంకటరమణా రెడ్డి, జాయింట్ కలెక్టర్ డి కే.బాలాజీ , డిఆర్ఓ కోదండరామి రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో పరిశీలించారు. కలెక్టర్ మీడియాకు వివరిస్తూ కొత్తగా ఏర్పడిన తిరుపతి జిల్లాకు సంబంధించి ఇవిఎంలను భద్రపరచడానికి భద్రతా ప్రమాణాల మేరకు గుర్తించి ఎన్నికల కమిషన్ అనుమతి మేరకు వేర్ హౌసింగ్ కార్పోరేషన్ కాంపౌండ్ లో గోడౌన్ గుర్తించి ఏర్పాటు జరిగిందని ఇప్పటికే వివి పాట్స్ జిల్లాకు చేరుకున్నాయని అన్నారు. ఇవిఎంలు కూడా త్వరలో రానున్నాయని అన్నారు. వివి పాట్స్ భద్రపరిచిన తరువాత వర్షం పడిందని ఎవైన గోడౌన్ లలో లీకేజీలు వున్నయాయని పరిశీలిం చడం జరిగిందని , ఎలాంటి ఇబ్బంది లేదని అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశించాక ఓటింగ్ యంత్రాల పనితీరు పరిశీలించడం జరుగుతుందని అన్నారు. 24/7 పోలీస్ భద్రత, సి సి కెమరాల పర్యవేక్షణ , విజిటింగ్ రిజిస్టర్ వంటివి ఏర్పాటు చేసామని అన్నా రు. కలెక్టర్ , జేసిల పర్యటనలో రాజకీయ పార్టీల ప్రతినిధులు వైసిపి ప్రతినిధి ప్రభాకర్ , టిడిపి ప్రనినిది మునిరెడ్డి , రేణిగుంట తహసిల్దార్ ఉదయ్ సంతోష్ , ఎన్నికల తహసిల్దార్ సురేష్ , రెవె న్యూ సిబ్బంది , అధికారులు పాల్గొన్నారు.

తుడా చైర్మన్ మోహిత్ రెడ్డిని సన్మానించిన నెరబైలు ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : తుమ్మలగుంటలోని చెవిరెడ్డి నివాసంలో తుడా చైర్మన్‌గా నియమితులు ఐన సందర్భంగా మోహిత్ రెడ్డిని ఎర్రవారిపాలెం మండలం నెరబైలు ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసు లోనే తుడా చైర్మన్ పదవి రావడం చాలా సంతోషంగా ఉంది.2024 ఎలక్షన్‌లో యువ నాయకుడు మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెల్పించు కోవడా నికి ప్రతి ఒక్కరు పార్టీ కోసం కష్టపడాలి అని తెలియచేసారు. నెరబైలు పం చాయతీని తుడా నిధులతో అభివృద్ధి చేయాలి అని మోహిత్ రెడ్డికి తెలియచేసారు.పంచాయతీలో ఏ ఏ అభివృద్ధి పనులు కావాలో తెలియచేస్తే ఆ పనులను మంజూరు చేస్తాం అని మోహిత్‌రెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో నెరబైలు ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి,జయంత్,బాబు రెడ్డి,హరిహర రెడ్డి,వార్డ్ మెంబర్ రాంబాబు మరియు మిత్ర బృందం పాల్గొన్నారు.

మంచు విష్ణుకి ఎంజీఎం గ్రూప్ అధినేత ఘనస్వాగతం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి భక్తుడు అయినటువంటి భక్త కన్నప్ప సినిమా ని శ్రీకాళహస్తిలో షూటింగ్ కోసం విచ్చేసిన మంచు విష్ణు, మోహన్ బాబును హెూటల్ ఎంజిఎం గ్రాండ్ నందు పుష్పగుచ్ఛంతో ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు, వారి తండ్రి గుడ్లూరు చెంచు రామానాయుడు (92) ఘన స్వాగతం పలికారు. సినీ హీరో మంచు విష్ణు భక్త కన్నప్ప గుడి పైకి చేరుకుని పూజ చేసి సినిమా షూటింగ్ ను ప్రారంభిం చారు. అంతేకాకుండా ఈ సినిమా న్యూజిలాండ్ లో 45 డేస్ షూటి ంగ్ జరుగుతుందని ఈ సినిమాలో ప్రముఖులు అయి నటువంటి సినీ తారలు రజనీకాంత్, ప్రభాస్ కూడా ఈ సినిమాలో భాగమై ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. మోహన్‌బాబు సొంత ఊరు మోదు గులపాళెం, చెంచు రామానాయుడు అవ్వ ఉరు కోబాకు పక్క పక్కన ఊర్లు అవ్వడం వలన వారి బంధుత్వాలను మరొక్కసారి గుర్తు చేసుకుం టూ ఆప్యాయంగా ఈ సందర్భంగా మాట్లాడుకున్నారు.

సొంత నిధులతో పెళ్లికానుక

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు, డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజక వర్గంలో జరుగుతున్న పెళ్లిళ్లకు తన సొంత నిధులతో పెళ్లి కానుకను అందిస్తున్నారు. అందులో భాగ ంగా శుక్రవారం చంద్రగిరి మండలం చంద్రగిరి పంచాయతీలోని చర్చి వీధి నందు 20/08/2023 వ తేదిన డి.కె.ఢిల్లీరాణి, జి.రూప్ కుమార్ పెళ్లి సందర్భంగా బంగారు తాళి బొట్టు, వెండి మెట్టెలు, వధూవ రులకు బట్టలు, స్వీట్స్ మరియు గ్రీటింగ్ కార్డ్ ఎమ్మెల్యే చెవిరెడ్డి పంపించడం జరిగింది. ఈ పెళ్లి కానుకను చంద్రగిరి ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డిభాస్కర్ రెడ్డి,చంద్రగిరి పంచాయతీ టౌన్ అధ్యక్షుడు పార్లపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ రూపా రామూర్తి, ఎంపీటీసీ మాధవ రెడ్డి,వార్డు మెం బర్లు రాజ మునింద్ర, జ్యోతి ప్రసన్న, నాయకులు మిరియాల నగ్రజ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నవీన్ రెడ్డి, మూలస్థానమ్మ బోర్డ్ మెంబర్ టి.చంద్ర శేఖర్ రెడ్డి,సచివాలయం కన్వీనర్ ఒ. వెంకటేష్ చేతుల మీదుగా పెళ్ళి కానుకను అందచేసారు.

నిరుపేదలకు భూ పంపిణీ చేయాలి: సిపిఐ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని కుక్కంబాకం రెవిన్యూ పరిధిలోనీ తానిగిల్లు గ్రామం వద్ద ఉన్న వివాదాస్పద భూమినీ నిరుపేదలకు భూ పంపిణీ చేయాలని శుక్రవారం సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య అన్నారు కుక్కంబాకం రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 181 లో సుమారు 60 ఎకరాలు 40 సంవత్సరాలుగా వివాదస్పదముగా ఉన్నది ఈ భూమి పై గతంలో సిపిఐ నాయకులు పోరాటం చేసి ఉన్నది ఈ వివాదాస్పద భూములపై గత మూడు రోజుల నుంచి చెట్లు పుట్ట తీర్చడం పై వివాదంగా మారింది. రెవెన్యూ అధికారులు పూర్వపురాలు పరిశీలించి నిరుపేదలను గుర్తించి భూ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం

- చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర - రామచంద్రాపురం : ప్రజా సంక్షేమం కోసం నిరంతరం తపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ మానాన్న చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు శుక్రవారం మండలంలోని నిలువురాళ్ళ కమ్మపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు అందులోభాగంగా పడమటి వాడలో చేరుకున్న ఆయనకు వైఎస్ఆర్ సిపి యువ నాయకులు నాదెండ్ల గోపీ చౌదరి నెల్లేపల్లి సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు అనంతరం దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్ఆర్ అభిమానులతో కలిసి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో భాగంగా గడప గడపకు వెళ్ళి ప్రజల క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు సంక్షేమ పథకాలను గురించి వివరించారు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు పింఛన్లు అందేటట్లుచూడాలనిఅధికారులు ఆదేశించారు నిలురాళ్ళ కమ్మపల్లి, ముప్పాల హరిజన వాడ, వేణుగోపాలపురం గ్రామాల్లో గడపగడపకు వెళ్ళిన హర్షిత్ రెడ్డికి మహిళలు కర్పూర హారతులు పట్టి ఆశీస్సులతో దీవించారు ప్రజలకోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని, నియోజకవర్గ ప్రజలే నా కుటుంబమంటూ ప్రజాక్షేత్రంలో నడుస్తున్న చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు మానాన్నగారు మోహిత్ రెడ్డి ఆశీర్వచనం అందించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏవి బ్రహ్మానంద రెడ్డి, జడ్పీటిసి వల్లేటి డిల్లీ రాణి, ఎంపి టిసిలు కొట్టే చంద్రశేఖర్ రెడ్డి,గొబ్బిళ్ళ మునేంద్రబాబు, పరిశీలకులు వీరపల్లి గణపతి నాయుడు, మండల కన్వీనర్ యెద్దుల చంద్రశేఖర్ రెడ్డి,డివిజనల్ అధ్యక్షులు పాలపర్తి బాబు యాదవ్,ముచ్చేలి భాస్కర్ రెడ్డి, సర్పంచ్‌లు నడవలూరు గణపతి రెడ్డి,హిమాల్ రెడ్డి, గోవర్ధన్ యాదవ్, వైఎస్ఆర్ సిపి నాయకులు వల్లేటి భానుకుమార్ రెడ్డి, యస్. యోగానంద రెడ్డి, ఆర్. చంద్ర బాబు, మోదుగ పాళ్యం, యశ్వంత్ రెడ్డి, శేషాద్రి రెడ్డి,లోకనాథ్ రెడ్డి,నెల్లేపల్లి వెంకటేష్ ,మేఘనాథం నాయుడు, భాస్కర్ రాయలు, సాయి శశికాంత్, వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు , వి ఆర్ ఓ బాబూ ఖాన్, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

శివ క్షేత్రంలో మద్యం,గుట్కా,ధూమపానం తాండవం..?

ఉదాసీన వైఖరిలో అధికారులు, ధర్మకర్తల మండలి

తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జ్ఞాన ప్రసన్నాంబిక సమేత వాయు లింగేశ్వర స్వామి వారి సన్నిధిలో మద్యం,గుట్కా,ధూమపానం తాండవిస్తున్నా ధర్మకర్తల మండలి అధ్యక్షులు, అధికారులు మాత్రం ఉదాసీన వైఖరిలో ఉన్నారని తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞాన ప్రసన్నాంబిక సమేత వాయు లింగేశ్వర స్వామి వారి సన్నిధిలో కార్యనిర్వహణ అధికారి వారి కార్యాలయా నికి కూతవేటు దూరంలో ఉన్న నాలుగవ ద్వారం పక్కన ఉన్న వాణిజ్య దుకాణాల నందు విచ్చలవిడిగా మద్యం బాటిళ్ళు, ధూమపాన పీకలు, గుట్కా ప్యాకెట్లు దర్శనం ఇవ్వడం చాలా బాధాకరం,దురదృష్టకరం అన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఇక్కడ అసంఘిక కార్యకలాపాలకు అడ్డాగా నిలయతాండవంగా దర్శనం ఇవ్వడం చాలా బాధాకరమని తెలిపారు. దేశ విదేశాలు ,తమిళనాడు ,కర్ణాటక మరి యు సుదూర ప్రాంతాల నుంచి వస్తున్నటువంటి భక్తుల కనీస సౌకర్యాలు నెరవేర్చడంలో విఫలమవుతున్నటువంటి అధికారులు,అధికార పార్టీ నాయకులు, ధర్మకర్తల మండలి మరియు ప్రత్యేక ఆహ్వానితుల కమిటీ, ఉత్సవ విగ్రహా లుగా ఉంటూ పర్యవేక్షణ లోపం అనేది తేట తెల్లం అవుతుందని చెప్పారు. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ధర్మకర్తల మండలి జవాబుదా రీతనంగా ఉండవలసింది పోయి రోజు ఏదో ఒక అంశంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రతిష్టతను దిగజార్చే దుస్థితికి అధికారులు తీసుకు వస్తున్న తీరు చాలా బాధాకరం, అధికారులు శాఖా పరంగా తమ పట్టును కోల్పోతున్నారు అనేది అక్షర సత్యమన్నారు. రాజకీయ నాయకుల సేవలో,కాంట్రాక్టర్ల సేవలో వివిఐపిల సేవలో తలమునకలై శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి ప్రతిష్టతను దిగజార్చే దుస్థితికి తీసుకురా వడం బాధాకరమని తెలిపారు. ఇకనైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు చమర గీతం పాడవలసిన అవసరం, ఆవశ్యకత అధికారుల పైన ఎంతైనా ఉందని, అట్లు లేని యెడల శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశానుసారం శివ భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని పోరాడే దిశగా ముందుకు వస్తామని హెచ్చరించారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా



----- శ్రీకాళహస్తి ఖ్యాతిని -----

ప్రపంచ దేశాలకు చాటి చెప్పడమే లక్ష్యం

- సినీ హీరో మంచు మోహన్‌బాబు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: 'కన్నప్ప' సినిమా ద్వారా శ్రీకాళహస్తి క్షేత్ర ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడమే తమ లక్ష్యమని ప్రముఖ సినీ హీరో, విలక్షణ నటులు మంచు మోహన్ బాబు చెప్పారు.మోహన్‌బాబుకుమారుడు మంచువిష్ణు నటించే 'కన్నప్ప' సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి మునుపు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ పూజల్లో మోహన్ బాబుతో పాటు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, మంచు విష్ణు, సినీ కథానాయిక నిపూర్ సన్నన్, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి, ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ పూజల్లో పాల్గొన్నారు. పూజల అనంతరం మంచు మోహన్‌బాబు ఆలయ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. తమ తల్లిదండ్రులకు సంతానం లేక పోవడంతో ఏర్పేడు మండల పరిధిలోని బత్తినయ్యకోనలో వెలసిన బత్తినయ్యను వేడుకోగా ఆ స్వామి వారు ఐదు మంది సంతానాన్ని ప్రసాదించారని చెప్పారు. ఆ దేవుని వరంతో తాను జన్మించడంతో తమ తల్లిదండ్రులు తనకు భక్తవత్సలం అని నామకరణం చేశారన్నారు. బత్తినయ్య, శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆశీస్సులతో తాను ఈ స్థాయికి ఎదిగానన్నారు. అందుకే శ్రీకాళహస్తి క్షేత్ర మహాత్యంను ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలనే ఆశయంతో తన కుమారుడు మంచు విష్ణు ద్వారా 'కన్నప్ప' సినిమాతీయాలనినిర్ణయించామన్నారు. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ... కన్నప్ప సినిమా ప్రారంభోత్సవ పూజల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఇక శ్రీకాళహస్తీశ్వర ఆలయ అభివృద్ధికి టీటీడీ తనవంతు సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు, ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్, పసల సుమతి తదితరులు పాల్గొన్నారు.

అటవీ హక్కుల చట్టం అమలు చేయాలి :సిపిఐ



విశాలాంధ్ర - వరదయ్యపాలెం : తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం తొండంబట్టి పంచాయతీలోని ఎంజీ నగర్ గిరిజనులకు అటవీ హక్కుల చట్ట ప్రకారం స్మశాన స్థలం కేటాయించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్తి వేడు నియోజకవర్గం కార్యదర్శి ఆంభాకం చిన్ని రాజ్ ఫారెస్ట్,,మరియు ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు ఈరోజు ఫారెస్ట్ అధికారులు వివాదం చేస్తున్న ఎంజీ నగర్ గిరిజన కాలనీ వాసుల స్మశాన స్థలాన్ని చిన్ని రాజు నాయకత్వంలో సిపిఐ బృందం పరిశీలించడం జరిగింది.ఆ సందర్భంగా చిన్ని రాజు మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం? సెక్షన్,3(1 ప్రకారం అటవీ భూమి కలిగి ఉండటానికి, జీవించడానికి నివసించడానికి జీవనోపాధికి వీలుగా దానిని సాగు చేసుకోవడానికి వ్యక్తిగతంగా లేదా సామూహికంగా షెడ్యూల్ తెగలు ఇతరుల సాంప్రదాయక అటవీ నివాసాలకు హక్కు లభిస్తుందని ఆయన అన్నారు 2005 డిసెంబర్ 13 నాటికి ఫారెస్ట్ భూములలో దేవతల పేరుతో మొక్కుబడి చేసుకుంటున్న, తాగునీరు గుంటైనా, సామాజిక అవసరాల కోసం వాడుకునే బాటైనా, స్మశాన స్థలమైన వ్యక్తిగతంగా సామూహికంగా భూములు సాగు చేస్తూ ఉంటే వారు నివసిస్తున్న గ్రామాలలో ఎఫ్ ఆర్ సి కమిటీలు ఏర్పాటు చేసి వారి వద్ద నుండి క్లైములు ఫారెస్ట్ అధికారులు తీసుకొని గ్రామ సభలు పెట్టి నిర్ధారించుకుని జిల్లా ఎఫ్ఆర్సి కమిటీలకు పంపి గిరిజనులకు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని 2005లో పార్లమెంట్లో వచ్చిన అటవీ హక్కుల చట్టం చెబుతుంటే ఫారెస్ట్ అధికారులు ఎంజీ నగర్ గిరిజనులు తరతరాలుగా ఉపయోగించుకుంటున్నటువంటి స్మశాన స్థలాన్ని మీరు వాడుకోవడానికి వీలు కాదని వారిని భయభ్రాంతులకు గురిచేయడం చాలా సోషనీయమని బీర కుప్పం బీట్ ఆఫీసర్ నాగేశ్వరరావు మీ గ్రామంలో శవం పడితే ఎట్టి పరిస్థితుల్లో స్మశానంలో ఖననం చేయడా నికి వీలు లేదని స్మశానం వేరే చోట చూసుకోండి అని చెప్పడం చాలా దారుణమని గిరిజనులు మానసిక ఆందోళనకు గురవుతున్నారని సత్యవేడు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కల్పించుకొని పంచా యితీ ఎఫ్ ఆర్ సి కమిటీ ఏర్పాటు చేసి గ్రామ సభ నిర్వహించి గిరిజనుల వద్ద నుండి క్లైములు తీసుకొని పై అధికారులకు తెలియజేసి అటవీ హక్కుల సొట్ట ప్రకారం గిరిజనులకు స్మశాన స్థలం అప్పజెప్పాలని చిన్ని రాజ్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఖాతారి తరుణ్ కుమార్, ఏఐటియుసి మండల నాయకులు చంద్ర, గ్రామ గిరిజనులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహాభారత ఉత్సవాల ప్రత్యేక ఆహ్వానితులు

---- సర్పంచ్ రూపరామమూర్తి రూ.50 వేలు విరాళం ----

విశాలాంధ్ర - చంద్రగిరి: మహాభారత ఉత్సవాలలో ప్రత్యేక ఆహ్వానితులైన చంద్రగిరి గ్రామ పంచాయతీ సర్పంచ్ ముద్రికుప్పం రూపరామమూర్తి దంపతులు శుక్రవారం ఉదయదారులుగా వ్యవహరించారు. పినపెద్ద విరూపాక్షి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో మహాభారత ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మధ్యాహ్నం ఆలయానికి చేరుకున్న సర్పంచ్ దంపతులు శ్రీధర్మరాజుల స్వామి వారి ఆలయానికి రూ.50 వేలు విరాళం అందజేశారు. అదేవిధంగా హరికథ భాగవతారిణి రెడ్డి కుమారిని దుశ్శా లువ, పూల మాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ క్రమంలోనే భాగవతారిణికి రూ.1.116/-లు, వాయిద్య బృందానికి రూ.1,116/-లు, ఆలయ మేళతాళవాయిద్య బృందానికి రూ.3,000/-లు రానుకగా అందజేశారు. అంతకుముందు పిన పెద్ద శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పూజారి సర్పంచ్ దంపతులకు సాదర స్వాగతం పలికి, ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. మహాభారత ఉత్సవాలు మనకు లభించిన వారస త్వ సంపద అన్నారు. ఏటా ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మహాభారత ఉత్సవాలు జరిపించడం ద్వారా సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటల సమృద్ధి చెందుతాయనే విశ్వాసం రైతులతో పాటు సర్వత్రా నెలకొనివుందన్నారు. ధర్మరాజుల స్వామి వారి ఆలయ అభివృద్ధిలో తాము భాగస్వాములు కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్‌లు పట్టివేత



విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను తహసిల్దార్ భార్గవి ఆదేశాల మేరకు శుక్రవారం రెవెన్యూ సిబ్బంది పట్టుకున్నారు. రెవెన్యూ అధికారుల సమాచారం మేరకు వివరాలు కాళంగి నది పరివాహ ప్రాంతము నుండి ఇతర మండలాల చెందిన ఇసుక వ్యాపారస్తులు అక్రమంగా అడ్డు ఆపు లేకుండా ఇసుక తరలిస్తున్న వారిపై రెవెన్యూ అధికారులు నిఘా ఏర్పాటు చేశారు, నిఘా ప్రకారం వీఆర్ఏలు ఇసుక తరలిస్తున్న ప్రాంతము నుండి పట్టుకున్నారు ఈ ట్రాక్టర్లు తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిజ్ చేశారు.

త్వరలో మూడో రైల్వే ట్రాక్ ప్రారంభిస్తాం

సౌత్ సెంట్రల్ రైల్వే సేఫ్టీ కమిషనర్ పరంజీవ్ సక్సేన

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు - మనుబోలు మధ్య మూడో రైల్వే లైన్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. సౌత్ సెంట్రల్ రైల్వే సేఫ్టీ కమిషనర్ పరంజీవ్ సక్సేన నూతనంగా నిర్మించిన బ్రిడ్జిలు, ట్రాక్ ను పరిశీలించారు. మూడవ లైన్ నిర్మాణంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విజయవాడ - గూడూరు మూడో రైల్వే లైన్ నిర్మాణానికి 2015-16 బడ్జెట్ లో గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయన్నారు మధ్యలో కరోనాతో కొంత మేర పనుల ఆలస్యమయ్యాయని తెలిపారు. ప్రస్తుతం సింగరాయకొండ నుండి గూడూరు వరకు రైల్వే లైన్ నిర్మాణం పూర్తయిందన్నారు. మనుబోలు - గూడూరు మధ్య ఎక్కువగా రైల్వే బ్రిడ్జిలు ఉన్నాయన్నారు. అనంతరం ఆయన 120 కిలోమీటర్ల వేగంతో ట్రైన్ లో కొత్త రైల్వే లైన్ పై ప్రయాణించి ట్రాక్ ను పరిశీలించామన్నారు. సేఫ్టీ కమిషనర్ ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. రైల్వేలైన్ బ్రిడ్జిల నిర్మాణంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రైల్వే శాఖ ఆదేశాలతో నూతన రైల్వే లైన్ పై రైళ్ల రాకపోకల ప్రారంబిస్తారన్నారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో ఏడీఆర్ఎం శ్రీనివాసరావు, డీఓఎం నరేంద్ర వర్మ, డీఎస్ఓ శ్రీనాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.